మూతపడిన బోటింగ్ యూనిట్‌ను తెరవాలి

సిపిఐ నగర కార్యదర్శి యన్. వెంకటశివ

విశాలాంధ్ర-కడప రూరల్ : దేవుని కడప చెరువు వద్ద నిర్వహిస్తున్న బోటు షికారు గత నెల రోజులుగా మూతపడిందని, వెంటనే ఆపరేటర్‌ను నియమించి బోటింగ్ యూనిట్‌ను పున: ప్రారంభించాలని సిపిఐ నగర కార్యదర్శి ఎస్. వెంకటశివ డిమాండ్ చేశారు. పాత కడప చెరువు వద్ద మూతపడిన బోటు షికారు యూనిట్‌ను శనివారం సిపిఐ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకట శివ మాట్లాడుతూ ఇక్కడ పనిచేస్తున్న బోటింగ్ యూనిట్ ఆపరేటర్‌ను గత నెలలో పులివెందుల దగ్గర గల పార్నపల్లె టూరిజం జలాశయ బోట్ షికారు కేంద్రంకు బదిలీ చేయడం వల్ల ఆపరేటర్ లేక దేవుని కడప బోటి షికారు మూతపడడం దారుణమన్నారు.బోటు షికారు పరిసర ప్రాంతంలో చిల్డ్రన్స్ పార్క్ ఏర్పాటు చేసి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామన్న పాలకుల మాటలు అటకెక్కాయని విమర్శించారు. మూలన పడ్డ బోటు పూర్తిగా శిథిలమై పని రాకుండా పోయే ముందే బోటింగ్ త్వరితగతిన పున: ప్రారంభించాలని, లేకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి కృష్ణమూర్తి, నగర కార్యవర్గ సభ్యులు బ్రహ్మం, మల్లికార్జున, భాగ్యలక్ష్మి, నాగరాజు, భద్రయ్య, వీరాంజనేయులు, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యాంధ్రప్రదేశ్‌గా ఆంధ్రప్రదేశ్ : తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: రాష్ట్ర క్రమేణా అనారోగ్యాంధ్రప్రదేశ్‌గా మారుతోందని కాంగ్రెస్ మీడియా చైర్మన్ తులసిరెడ్డి విమర్శించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం క్రమేణా బిపి,సుగర్ వ్యాధిగ్రస్తుల శాతం క్రమేణా పెరుగుతూ ఉందన్నారు. సర్వే ప్రకారం బిపి కేసుల శాతం జాతీయ స్థాయిలో 25 శాతం కాగా ఆంధ్రప్రదేశ్ లో36.49 శాతం వచ్చిందన్నారు.సుగర్ రోగుల శాతం జాతీయ స్థాయిలో 27 శాతం కాగా ఆంధ్ర ప్రదేశ్ లో34.11 శాతం ఉందన్నారు. దీనికి కారణం మన ఆహారంలో చిరుధాన్యాలు వాడకం తగ్గి పాలిష్ చేసిన బియ్యం వాడకం మరీ ఎక్కువ కావడం కారణమన్నారు. చౌక ధరల దుకాణాల ద్వారా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బియ్యం తో పాటు చిరు ధాన్యాలు సరఫరా చేయాలని, అలాగే చిరు ధాన్యాల వినియోగం పై అవగాహన కల్పించాలన్నారు. వైకాపా పాలనలో మొత్తం బడ్జెట్ లో పెట్టుబడి వ్యయం తగ్గిపోవడం గర్హనీయమన్నారు. దీనివల్ల రాష్ట్రంలో అభివృద్ధి ఆగిపోయిందని వెల్లడించారు. పెట్టుబడి వ్యయం. 2018-2019 లో రు20,002 కోట్లు.,2019-20 లోరు12,244 కోట్లు, 2020-2021 లో రు18,975 కోట్లు, 2021-22 లో రు16,372 కోట్లు.,పెట్టుబడి వ్యయం పెంచితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని వెల్లడించారు.

హజ్ హౌస్‌ను వినియోగంలోకి తీసుకురావాలి:టిడిపి

విశాలాంధ్ర - చెన్నూరు : గత ప్రభుత్వ హయాంలో ముస్లిం మైనారిటీల కోసం జిల్లాలో నిర్మించిన హజ్ హౌస్‌ను వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మన్సూరు అక్బర్, టిడిపి సీనియర్ నాయకులు షబ్బీర్ హుస్సేన్‌లు పేర్కొన్నారు. శనివారం హజ్ హౌస్ లో విలేకరులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హజ్ హౌస్ ను ప్రైవేటుపరం చేస్తే ఒప్పుకునే ప్రసక్తే లేదని ఉద్యమాలకు సిద్ధమవుతామని పేర్కొన్నారు. ముస్లింలపై ప్రభుత్వం కపట ప్రేమ చూపుతోందని, రాయలసీమలో మైనార్టీలు ఎక్కువగా ఉన్నారన్న ఉద్దేశంతో కడప జిల్లాలో పుత్తా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో మండలంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దాదాపుగా 27 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి నిర్మించారని దొంగ సాకులతో నిర్వీర్యం చేయాలని ప్రయత్నం చేస్తున్నారని అలాంటి ప్రయత్నాలు మానుకోవాలి అన్నారు. హజ్ హౌస్ ను కోవిడ్ సెంటర్ గా మార్చి ముస్లింల మనోభావాలను దెబ్బతీశారన్నారు. వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని, తెచ్చేంత వరకు ఉద్యమాలు చేస్తామని నిరసనలు తెలిపి ముస్లింలను ఒక తాటిక తెస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కడప పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి మంజూర్ అహ్మద్, మైనార్టీ నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ ఖాజాహుసేన్, మాజీ కోఆప్షన్ మెంబర్ గౌస్‌పీర్, టీడీపీ మండలాధ్యక్షుడు కల్లూరి విజయభాస్కర్‌రెడ్డి, రాష్ట్ర రైతు సంఘం నాయకులు మల్లికార్జునరెడ్డి, బాలకృష్ణారెడ్డి, బీసీ మండల సంఘం అధ్యక్షుడు ఆటోబాబు, 1వ వార్డు మెంబర్ బాబు, టీడీపీ కార్యకర్తలు, మైనార్టీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గిరిజన గురుకులాలలో ఉపాధ్యాయుల ఖాళీలు భర్తీ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఏపీ గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గిరిజన గురుకులాల్లో (యానాదులు) నెల్లూరు, ఉమ్మడి వైఎస్ఆర్ జిల్లాలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి డాక్టర్ ఎస్.వెంకటసుబ్బయ్య ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు జనవరి 31వ తేదీలోపల నేరుగా దరఖాస్తులు చేసుకోవాలని ఆయన వివరించారు. నెల్లూరు ఉమ్మడి వైఎస్ఆర్ జిల్లాలో సబ్జెక్టుల పరంగా పీజీటీ తెలుగు 1, గణితం 2, టీజీటీ హిందీ 1, ఇంగ్లీష్ 1, గణితం 2, సైన్స్ 2, సోషల్ 1, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ 3, ఫిజికల్ డైరెక్టర్ 1, పీఈటీ 3 ఖాళీలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ ఉద్యోగాలకు అర్హత ఉన్న మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులను జనవరి 31వ తేదీ సాయంత్రం 5 గంటలోపు ఉమ్మడి వైఎస్ఆర్ జిల్లా రాయచోటిలో ఉన్న పాఠశాల నందు నేరుగా అందజేయాలన్నారు. అదేవిధంగా ఫిబ్రవరి 4వ తేదీన డెమో క్లాసు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని ఇతర వివరాలకు 7382264994కు సంప్రదించాలని ఆయన సూచించారు.

గృహ నిర్మాణాల పరిశీలన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక ప్రొద్దుటూరు రోడ్డు జగనన్న లే అవుట్ కాలనీలో నిర్మాణంలో ఉన్న గృహాలను శనివారం గాలేరు-నగరి సుజలస్రవంతి స్పెషల్ కలెక్టర్ (హౌసింగ్) రామునాయక్, హౌసింగ్ పీడీ కృష్ణయ్యతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రామునాయక్ మాట్లాడుతూ నిర్దేశిత గడువులోపు పనులు పూర్తయ్యేలా వేగం పెంచాలని ఇక్కడి అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులలో అలసత్వం ప్రదర్శించరాదని, పనులలో పురోగతి సాధించాలని ఆయన దిశనిర్దేశం చేశారు. సకాలంలో గృహ నిర్మాణాలను పూర్తి చేయడం ద్వారా పేదల సొంతింటి కల సాకారం చేయాలని తద్వారా ప్రభుత్వ ఆశయం నెరవేరుతుందని ఆయన గుర్తుచేశారు. కాగా ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌చార్జి కమీషనర్ గంగిరెడ్డి, విద్యుత్ ఏఈ సుబ్బారావు, హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు, హౌసింగ్ వర్క్ఇన్‌స్పెక్టర్లు అంకయ్య, మహబూబ్‌బాష, సచివాలయాల ఇంజనీర్లు, 1వ కౌన్సిల్ వార్డు ఇన్‌చార్జి మోపూరి ప్రశాంత్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థి హక్కులు పోరాటాల ద్వారానే సాధ్యం

ఏఐఎస్ఎఫ్ పోరాట ఫలితంగానే ఎస్ఎస్‌సి, ఎంటీసీ కేంద్ర పరీక్షలు తెలుగులో

విశాలాంధ్ర-బద్వేల్ : స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బద్వేల్ ఏరియా కార్యదర్శి ఎం అశోక్ మాట్లాడుతూ భారత దేశం విభిన్నన సంస్కృతులకు కుల, మతాలకు, భాషలకు, జాతులకు నిలయంగా ఉంటూ భిన్నత్వంలో ఏకత్వంగా ఉన్న దేశం మనది. భాష అనేది జాతి ఉనికిని సంస్కృతిని ఆనవాయితులను తెలియజేసేది అలాంటి భాషా వివక్షతతో ఉన్నత విద్యకు దూరం కావడం చాలా బాధాకరం అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో విద్యనభ్యసించిన విద్యార్థులకు విషపరిజ్ఞానంపై పట్టుతో ఇతరులతో పోటీపడే సామర్థ్యం ఉన్నప్పటికీ కేవలం భాషా వివక్షత వల్ల వెనుకబాటుకు గురవుతున్నారన్నారు. మాతృభాష విద్యాభ్యాసం ఉన్నత చదువులకు అడ్డుగా ఉండదని గతంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య నాయకులు కడప జిల్లా ఎం.పీ అవినాష్ రెడ్డికి కేంద్రం నిర్వహించే విద్యా వైద్య ఉద్యోగ పరీక్షలన్నిటిని తెలుగులో నిర్వహించాలని వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఎం.పీ సానుకూలంగా స్పందించి ప్రధాని మోదీకి స్వయంగా లేఖ రాయడం జరిగింది. తదనంతరం ఢిల్లీ జంతర్ మంతర్ లో ధర్నాలు నిర్వహించడం జరిగింది. విద్యార్థి ఉద్యమాల ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం ఎస్ఎస్‌సి, ఎంటీసీ పరీక్షలను తెలుగులో నిర్వహించాలని ప్రకటించడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు విజయ్ మళ్లీ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత వారోత్సవాలపై విద్యార్థులకు అవగాహన:ఆర్టీవో

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: రోడ్డు ప్రమాదాలను అరికట్టేవిధంగా ప్రతి ఒక్కరు తమ ప్రాణాలను కాపాడుకునే విధంగా ప్రతి ఒక్కరు పాటించాలని ఆర్టీఓ చంద్రశేఖర్ రావు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని దీప్తి రెసిడెన్సియల్ స్కూల్‌లో విధ్యార్థిని విధ్యార్థులకు రోడ్డు భద్రత వారోత్సవాలపై వారికి అవగాహణను కల్పించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క మనిషి తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని, మధ్యం సేవించి వాహనాలు నడపరాదని అన్నారు. చిన్నారులు వాహణాలు నడిపిన ప్రమాదాలను కొని తెచ్చుకోకుండా తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని, ఎక్కువ శాతం మైనర్ పిల్లలే డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారని అన్నారు. వాహణదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని అన్నారు. ప్రతి ఒక్కరు లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యాక్రమంలో దీప్తి స్కూల్ కరస్పాండెంట్ రమణారెడ్డి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

సబ్ ప్లాన్ చట్టాన్ని ఏపీ ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధి చట్టంగా మార్చాలి

దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు డిమాండ్

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప హెూచిమిన్ భవన్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర కేంద్రం నుంచి డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరపతి సుబ్బారావు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం పేరును ఏపీ ఎస్సీ ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధి చట్టంగా మార్చి కొనసాగించాలని డిమాండ్ చేస్తూ శనివారం పార్టీ ప్రజాసంఘాల నాయకులతో ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు తెలిపారు. ఈ సమావేశానికి డీహెచ్‌పీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం.సుధీర్ అధ్యక్షత వహించగా డిహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసులు, హేతువాద సంఘం అధ్యక్షుడు సీఆర్‌వీ ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి. వేణుగోపాల్, సుబ్రమణ్యం, పుష్పగిరి చంద్రశేఖర్, ఎన్.వెంకట శివ,కే.సి.బాదుల్లా, దళిత సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కైపు రామాంజనేయులు, యాదవ సంక్షేమ సంఘం నారాయణయాదవ్, జిల్లా అధ్యక్షుడు మనోహర్, తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు మాట్లాడుతూ 2013 కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సబ్ ప్లాన్ చట్టం కోసం దళిత గిరిజన సంఘాలు చేసిన పోరాటాల ఫలితంగానే రూపొంది దళిత గిరిజన గ్రామాల వార్డుల అభివృద్ధికి ఎంతో దోహదపడిందన్నారు. అయితే ఈ చట్టం 2013 నుండి నేటికీ 2023 జనవరి 23వ తేదీన పది సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ఈ సబ్‌ప్లాన్ చట్టాన్ని మరో పదేళ్లు కొనసాగించాలని కోరుతున్నామన్నారు. దళిత గిరిజన మైనార్టీలకు ప్రత్యేక చట్టం ఉండాలని నాటి ప్రధాని ఇందిరా గాంధీ ఆలోచన చేశారని తెలిపారు. ఈ చట్టం తీసుకువచ్చిన సమయంలో దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జల్లి విల్సన్ ఎమ్మెల్సీగా శాసనమండలిలో ఉండి చట్టం పటిష్ట అమలుకు కృషి చేశారన్నారు. ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న చట్టాలను పాలకులు నీరుగారుస్తున్నారన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టిస్తూ దళిత కాలనీలో మురికి కూపాలుగా మారాయని చెప్పారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గాలి చంద్ర మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళిత గిరిజనులకు నిధులు కేటాయించడంలో నిర్లక్ష్యం వహిస్తూ దళిత గిరిజన అభివృద్ధి చెందకూడదనే ప్రయత్నాలు చేస్తున్నాయని ఆరోపించారు. చిత్తశుద్ధి, ఆత్మగౌరం కోసం ఆలోచించి రాజకీయాలకతీతంగా అందరూ ముందుకు వచ్చి నేటి పాలకులను నిలదీయాలని కోరారు. దళిత గిరిజనుల ప్రత్యేక పథకాలను రూపొందించకుండా ఉన్న పథకాలు రద్దు చేయడం దారుణం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాల వలన ఈ పథకం నీరుగారి పోతున్నది. అనుకున్న లక్ష్యాలను సాధించలేకపోతున్నది అన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు లక్ష్మిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని త్వరలో కాల పరిమితి ముగుస్తున్న సందర్భంలో ఏపీ ప్రభుత్వం ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా పునరుద్ధరించి ఏపీ ఎస్సీ ఎస్టీ ప్రత్యేక నిధిగా శాశ్వత ప్రాతిపదికన ప్రభుత్వం అమలు చేయాలని కోరుతున్నామన్నారు. రాజ్యాంగం ద్వారా వచ్చిన హక్కులన్నిటిని ప్రభుత్వం కాల రాయడం దారుణం ఉప ప్రణాళిక నిధుల వినియోగంలో దేశంలోనే అన్ని రాష్ట్రాల కంటే ఏపీని మొదటి స్థానంలో ఉందనిచెబుతున్న వైకాపా ప్రత్యేకంగా కేటాయించిన నిధులన్నీ చేసిన ఖర్చులు ఎన్నో దానిపై శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. రద్దు చేసిన 27 ఎస్సీ ఎస్టీ సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని కోరారు. దళిత వ్యవస్థాపకులు రామాంజనేయులు సీఆర్‌వీ ప్రసాద్‌లు మాట్లాడుతూ నవరత్నాలతో ఎస్సీ ఎస్టీలకు ఎంతో మేలు జరుగుతోందని ఇక ఎటువంటి సంక్షేమ పథకాలు అవసరం లేదన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడం దారుణం అన్నారు. వాస్తవానికి ఇప్పుడు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చేతివృత్తుల సంఘం సంఘం నాయకులు పులికిష్టమూర్తి, భాగ్యలక్ష్మి, దళిత గిరిజన ప్రజా సంఘాల నాయకులు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి. ఓబయ్య, కే మునయ్య, సుధీర్, వెంకటరమణ, దాసరి ఏసురత్నం, జయన్న, నాగిరెడ్డి, ఇన్సాఫ్ నాయకులు మైనుద్దీన్, ప్రజా సంఘాల జిల్లా స్థాయి నాయకులు నాయకులు పాల్గొని మాట్లాడారు.

సంజీవ్‌నగర్‌లో ఇదేం ఖర్మ కార్యక్రమం

విశాలాంధ్ర- ప్రొద్దు టూరు: ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని సంజీవనగర్‌లో 11వ రోజు ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో టీడీపీ నియోజికవర్గ ఇంచార్జ్ డా.జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. సంజీవ్‌నగర్‌లో ఇంటింటికి తిరిగి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు బంగారు శ్రీనాథ్, రజక సంఘం వెంకటరమణ, శంకర్‌రెడ్డి, శివారెడ్డి, మాజీ కౌన్సిలర్ చెన్నయ్య, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఈవి సుధాకర్ రెడ్డి, 8వవార్డు మాజీ కౌన్సిలర్ చెన్నయ్య, రాష్ట్ర రైతు ఉపాధ్యక్షుడు కసిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, రాష్ట్ర తెలుగుయువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

చల్లా ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర -ప్రొద్దుటూరు: సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్ పట్టణంలోని అన్వర్ థియోటర్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్బంగా చల్లా రాజగోపాల్ మాట్లాడుతూ అన్ని దానాల్లో కెల్ల అన్నదానం గొప్పదన్నారు. మానవ సేవయే మాధవ సేవ అని, అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నారు. ప్రతి ఒక్కరు సేవాగుణం కలిగి ఉండాలన్నారు. పట్టణంలో ఎంతోమంది సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ప్రతి మనిషి మానవత్వంతో ముందుకు నడవాలన్నారు. నెలకు 4సార్లు అన్నదాన కార్యక్రమం చేస్తున్న తనకు ఎంతో తృప్తి ఇస్తుందన్నారు. పేదలు కడుపు నింపడమే తన జన్మకు సార్థకత అన్నారు.

కెఎస్ఆర్ఎమ్‌లో స్వచ్ఛత పక్వాడ -2023 నిర్వహణ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర శివారులోని కెఎస్ఆర్ఎమ్ ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం వారి ఆధ్వర్యంలో 34 వ జాతీయ రహదారి భద్రత వారోత్సవాలలో భాగంగా "స్వచ్ఛత పక్వాడ - 2023" నేడు శనివారం కళాశాల సభా సమావేశా మందిరంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జి.మీరాప్రసాద్ (డి.టి.ఓ) వైఎస్ఆర్ జిల్లా వారు బీటెక్ విద్యార్థులకు ఉద్దేశించి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా 34 వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలను జనవరి 18 నుండి 23వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్నట్లు తద్వారా ప్రజల్లో రహదారి ప్రమాదాల జరగకుండా అవగాహన పెంచి ప్రమాద రహితంగా తీర్చడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. విద్యార్థులు కూడ ప్రయాణ సమయంలో హెల్మెట్, సీట్ బెల్ట్ వంటి రక్షక కవచాలను ధరించాలని మార్గదర్శకాలను తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ విఎస్ఎస్ మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సురేష్ బాబు, కళాశాల సిబ్బంది, డ్రైవర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

బీసీ కార్పొరేషన్ చైర్మెన్ల పదవికాలం పొడిగింపు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: బీసీ కార్పొరేషన్ చైర్మెన్‌ల పదవి కాలాన్ని పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆంధ్రప్రదేష్ దేవాంగ కార్పొరేషన్ చైర్మెన్, డైరెక్టర్ల పదవి కాలాన్ని పొడిగిస్తూ జీఓ నెం.47ను విడుదల చేసింది. దేవాంగ కార్పొరేషన్ చైర్మెన్‌గా సురేంద్రబాబు, డైరెక్టర్లుగా గోదిన నాగలక్ష్మి, మెట్ల శైలశ్రీ, దొంతంశెట్టి చిన్నవీరభద్రయ్య, కుండపల్లి మల్లేశ్వరి, శాంతి, సత్యనారాయణ, ఉప్పు శాంతకుమారి, మంచు చంద్రయ్య, దీప్తి, సరోజల పదవి కాలాన్ని పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

జనవరి 25న కలెక్టర్ కార్యాలయం వద్ద దీక్షలు

విశాలాంధ్ర-కడప రూరల్ : బిజెపి ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ధ్వంసం చేయడంలో భాగంగా మోడీ ప్రైవేటీకరణ విధానాలు ఆదాని అంబానీలకు లబ్ధి చేకూర్చేందుకు లాభాల్లో ఉన్న విశాఖ ఉక్కు పరిశ్రమను అమ్మేందుకు తహతహ లాడుతున్నారని సిపిఐ గాలిచంద్ర ఆరోపించారు. శనివారం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చంద్ర మాట్లాడుతూ జనవరి 27న విశాఖలో జరిగే కార్మిక మహాగర్జనకు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా జనవరి23,24 తేదీల్లో రెవెన్యూ డివిజనల్ ఆఫీసుల వద్ద జరిగే ఆందోళనలు జిల్లాలో జయప్రదం చేయాలని ఆయన అన్నారు. జనవరి 25తేదీన జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరిగే నిరసనలు దీక్షలుకు పార్టీ ప్రజా సంఘాలు,వివిధ రంగాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 32 మంది ప్రజల బలిదానాలతో, 26 వేల మంది రైతుల త్యాగాలతో 67 మంది శాసనసభ్యులు, ఏడుగురు పార్లమెంటు సభ్యులు రాజీనామాలతో ఆంధ్రుల హక్కు విశాఖ హుక్కు సాధించబడిందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మద్దతు లేకపోయినా సొంత గనులు కేటాయించక పోయిన నిర్విఘ్నంగా నడుస్తు నేడు 35 వేల మంది పర్మనెంటు, కాంట్రాక్ట్ ఉద్యోగులకు ప్రత్యక్షంగా, లక్షమందికి పరోక్షంగా ఉపాధి చూపిస్తున్నది అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు 50 వేల కోట్ల పన్నులు,ఇతర డివిడెంట్లు రూపంలో సమకూర్చిన కేవలం 5 వేల కోట్ల కేంద్ర మూలధనంతో ఇంత స్థాయికి ఎదిగిన పరిశ్రమను, రాష్ట్ర అభివృద్ధికి కీలక భూమికి పోషిస్తున్న ఫ్యాక్టరీని ప్రత్యేకించి విశాఖ అభివృద్ధి పథంలో నిలిపిన సంస్థను బిజెపి సర్కార్ ప్రైవేటికరణ చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. దేశంలో నవరత్న కంపెనీలలో రాష్ట్రంలో ఉన్న ఏకైక భారీ పరిశ్రమ తెలుగు ప్రజల భావోద్వేదాలకు బలిదానాలతో నిర్మితమైన ఉక్కు ఉత్పత్తులో దేశంలోనే మన్నికైన నాణ్యమైన ఫ్యాక్టరీని ప్రభుత్వ రంగంలోనే నిలబెట్టుకోవడానికి రెండు సంవత్సరాలుగా విశాఖ స్టీల్ కార్మికులు నిర్వాసితులు, రాష్ట్రంలోని అన్ని తరగతులు, విభాగాల ప్రజల్లో, రాజకీయ పార్టీలు,ప్రజాసంఘాలు ఉద్యమాలు పోరాటాలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి సిగ్గు,ఎగ్గు లేదని ఎద్దేవాచేశారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అనుఅనువునా తీవ్ర అన్యాయాన్ని తలపెట్టిన ప్రజలు ఆందోళనలు నిరసనలు పెడసేవను పెడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంవి.సుబ్బారెడ్డి సి. సుబ్రహ్మణ్యం, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి.వేణుగోపాల్, ఎల్.నాగసుబ్బారెడ్డి, డిప్యూటీ జనరల్ సెక్రటరీ కెసి.బాదుల్లా పాల్గొన్నారు.

ఎస్ఎస్‌సి పరీక్షలు

తెలుగులో నిర్వహించడం సంతోషకరం - ఏఐవైఎఫ్

విశాలాంధ్ర-కడప రూరల్ : భారత ప్రభుత్వం స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఎస్ఎస్సి అంతర్భాగంలోని మల్టీ టాస్కింగ్ స్టాఫ్ ఉద్యోగ నియామక పరీక్షలు హిందీ ఇంగ్లీష్‌తో పాటు తెలుగుతో పాటు 13 అధికారిక భాషలలో నిర్వహిస్తున్నట్టు ప్రకటించడం సంతోషకరమని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ద్రావిడ సురేష్ వర్షం వ్యక్తం చేశారు. శనివారం రారా గ్రంథాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ భారత ప్రభుత్వం నిర్వహించే ఉన్నత విద్య ఉద్యోగ నియామక పరీక్షలు తెలుగులో నిర్వహించాలని చాలా రోజులుగా పోరాటం నిర్వహిస్తున్నామని తెలిపారు. గతంలో కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డికి కూడా వినతిపత్రం ఇస్తే వారు ప్రధానమంత్రికి లేఖ కూడా రాశారన్నారు. భాషా వివక్ష చూపకుండా ఉన్నత విద్యా ఉద్యోగ పరీక్షలు అన్నీ తెలుగులో నిర్వహించాలని అనేక సందర్భాల్లో సదస్సులు నిర్వహించడం ఎంపీలకు విన్నవించడంతో పాటు 2022 నవంబర్ 25న ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపట్టడం జరిగింది. ఫలితంగా ఎస్ఎస్‌సి ఎంటిఎస్ పరీక్షలు 13 భాషలలో పరీక్షలు నిర్వహిస్తామని ప్రకటించటం సంతోషకరం ఉన్నత విద్య ప్రవేశ, అర్హత పరీక్షలు యుజెసి నెట్, సీఎస్ఐఆర్ నెట్, గేట్, జి పాట్ జేఈఈ యూపీఎస్సీ ఎస్ఎస్సితో పాటు ఆర్ఆర్బి ఆర్బిఐ ఐబిపిఎస్ డిఫెన్స్ మొదలగు ఉద్యోగ నియామక పరీక్షలు తెలుగులో నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జిల్లా కార్యవర్గ సభ్యులు నాగేంద్ర, చైతన్య, నాగార్జున తదితరుల పాల్గొన్నారు.

డ్రైవర్‌లు వృత్తిలో అప్రమత్తంగా వుండాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : డ్రైవర్ వృత్తిలో ఎంతో జాగ్రత్త వహించాలని ఎందరు జీవితంలో డ్రైవర్ల చేతిలో ఉన్నాయని వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు అఫ్జల్ ఖాన్ అన్నారు. శనివారం చింతకొమ్మదిన్నె పరిధిలోని ఆర్టీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 34వ జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్ మాట్లాడుతూ ప్రతి డ్రైవరు మంచి శిక్షణతో పాటు కంటి చూపు పరీక్షలు చేయించుకోవాలన్నారు. డ్రైవర్ వృత్తిలో ఉన్న ప్రతి ఒక్క డ్రైవర్ ప్రమాదాలకు గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకుంటూ ప్రమాదరహిత సమాజంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ డ్రైవర్లు పాల్గొన్నారు.

దళిత పోరాట సమితి ఉపాధ్యక్షుడిగా మురళి

విశాలాంధ్ర-పులివెందుల: దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడిగా మిద్దె మురళీ ఎంపికయ్యారు. పులివెందుల నియోజకవర్గం తొండూరు మండలం మడూరు గ్రామానికి చెందిన మురళీ చాలా కాలం నుంచి దళిత హక్కుల కోసం పోరాడుతున్నారు. ఆ మేరకు కడప (సిపిఐ) హెూచ్మిన్. భవన్లో. దళిత హక్కుల పోరాట సమితి. జనరల్ బాడీ సమావేశంలో. ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మిద్దె. మురళి.మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం జిల్లా రాష్ట్రస్థాయి అగ్రశేణి నాయకులతో కలిసి కృషి చేస్తానన్నారు. తననుజిల్లా ఉపాధ్యక్షుడిగా పదవి ఎంపిక చేసినందుకు (సిపిఐ) కడప.జిల్లా కార్యదర్శి. గాలి చంద్రకి జిల్లా కార్యదర్శి. మునెయ్యలకు ధన్యవాదములు తెలిపారు.

రహదారి భద్రతావారోత్సవాలపై బైకు ర్యాలీ

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పులివెందుల పట్టణంలో నాల్గవ రోజు జాతీయ భద్రతా వారోత్సవాలపై శనివారం ర్యాలీ నిర్వహించారు. డీఎస్పీ శ్రీనివాసులు, ఎమ్‌విఐ వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రహదారి భద్రత పట్ల తీసుకోవాల్సిన అంశాలు, సూచనల తదితర విషయాలపై ర్యాలీలో నినాదాలు చేశారు. ప్రతి ఒక్కరూ రహదారి నియమ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని వరప్రసాద్ ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో సివిల్ సప్లై డైరెక్టర్ హల్ గంగాధర్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ హాజీవల్లీ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

జిల్లా స్థాయి చేతిరాత పోటీలు

విశాలాంధ్ర -పోరుమామిళ్ల : పోరుమామిళ్ల గవర్నమెంట్ జూనియర్ కాలేజీ నందు నరసాపురం గవర్నమెంట్ హై స్కూల్ నందు జిల్లా స్థాయి చేతిరాత పోటీలు జరిగాయి. ఇందులో భాగంగా అనేక పాఠశాల విద్యార్థులు దాదాపు 860 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారని చేతిరాత నిపుణులు అక్షర హ్యాండ్ రైటింగ్ డైరెక్టర్ మల్లేశ్వరరెడ్డి తెలియజేసారు.

గడ్డివామి దగ్ధం: రూ.60వేలు నష్టం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని పెద్దనపాడు గ్రామంలో గురువారం సాయంత్రం గడ్డివామి దగ్ధమై రూ.60వేల మేర నష్టం వాటిల్లింది. గ్రామానికి చెందిన రైతు రామిరెడ్డి ప్రసాద్‌రెడ్డి ఇటీవల రూ.60వేలు వెచ్చించి పశుపోషణార్థం మూడు ట్రాక్టర్ల ద్వారా తెచ్చి ఉంచిన వరిగడ్డి అగ్నికి ఆహుతైంది. అగ్ని ప్రమాదం ఎలా జరిగిందో బోధపడడం లేదు. సమాచారం అందుకున్న అగ్నిమాపక దళాలు సంఘటనా స్థలానికి చేరుకునేలోపే గడ్డివామి పూర్తిగా కాలి బూడిద అయింది. కాగా కష్టనష్టాలకోర్చి రూ.60వేలు వెచ్చించి తెచ్చిన గడ్డి అగ్నికి ఆహుతి కావడంతో మూగజీవాలను ఎలా పోషించాలో అర్థం కావడం లేదంటూ ప్రసాద్‌రెడ్డి పడిన ఆవేదన వర్ణణాతీతం. ప్రభుత్వం సదరు రైతుకు ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ మేరకు ప్రసాద్‌రెడ్డి మండల తాహసీల్దార్ నాగేశ్వర్‌రావు దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకుపోవడం జరిగింది.

సీపీఐ పోరుబాట పోస్టర్లు ఆవిష్కరణ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: జగనన్నా కాలనీల్లో ఇళ్ల నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ పోరుబాటను జయప్రదం చేయాలంటూ స్థానిక పెన్నానగర్‌లోని సీపీఐ కార్యాలయంలో పోస్టర్లను సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బి.రామయ్య, పట్టణ కార్యదర్శి పి.సుబ్బరాయుడులు ఆవిష్కరించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఇంటి నిర్మాణాలు భారమైయ్యాయని, రూ.1లక్ష 80వేలతో ఇంటి గునాదులు కూడ లేవని, కనుక రూ.5లక్షలు లబ్దిదారులకు ఇవ్వాలని, టిడ్కో ఇంటి నిర్మాణాలు మందకోడిగా సాగుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వంలో పనులు ప్రారంభించినా అని ప్రజల సొమ్మేనని ముఖ్యమంత్రి పంతాలకు పోకుండా టిడ్కో ఇళ్లను వాటి లబ్దిదారులకు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఈ నిరసనల్లో ప్రజలు విరివిగా భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు శివారెడ్డి, హరి, పట్టణ కార్యదర్శి షరీఫ్, ఏఐటీయూసీ నాయకులు మచ్చాశ్రీను, నాయబ్, ప్రతాప్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పవన్, వలరాజు, ఏఐవైఎఫ్ నాయకులు కసెట్టి సురేష్‌కుమార్, తేజ, ప్రమీళ, సుజాత, దస్తగిరమ్మ పాల్గొన్నారు.

విశాలాంధ్ర వైఎస్ఆర్ కడప జిల్లా

జగనన్న కాలనీల ఇళ్లకు ఐదు లక్షలు ఇవ్వాలి

సిపిఐ సంతకాల సేకరణలో జిల్లా కార్యవర్గ సభ్యులు పి. కృష్ణమూర్తి

విశాలాంధ్ర-కడప రూరల్ : నగరానికి సుదూరంగా అసౌకర్యాల నడుమ ఇంటి నిర్మాణాలు లబ్ధిదారులకు భారంగా మారాయని, పెరిగిన ధరలకు అనుగుణంగా జగనన్న కాలనీలో ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పులి కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. సిపిఐ పోరుబాటలో భాగంగా ఐదవ రోజు నానాపల్లి లేఔట్‌లో లబ్ధిదారుల నుండి సిపిఐ నాయకులు సంతకాల సేకరణ చేపట్టారు. స్థానిక సమస్యలను అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ జగనన్న కాలనీలో ఇల్లు కట్టాలంటే ప్రభుత్వ ఇచ్చే లక్షా 80 వేలు బేస్మెంట్ కట్టడానికి కూడా సరిపోవడం లేదని, ఇంటి నిర్మాణం పూర్తి అవ్వాలంటే దాదాపు 7 నుంచి 8 లక్షలు ఖర్చవుతున్నదన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన 18 రకాల మౌలిక వసతుల పనులు ఎక్కడన్నారు. ఫిబ్రవరి 6వ తేదీన కడప కలెక్టరేట్ వద్దకు, ఫిబ్రవరి 22న విజయవాడకు లబ్ధిదారులందరూ తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి వెంకటశివ, నగర కార్యవర్గ సభ్యులు పి.మల్లికార్జున, బ్రహ్మం, శంకర్ నాయక్, భాగ్యలక్ష్మీ, భద్రయ్య, నాగరాజు, చైతన్య, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ క్యాంటీన్ కార్మికులకు అన్యాయం చేయరాదు: ఎఐటియుసి

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప ఆర్టీసీ జోనల్ వర్క్ షాప్ యందు గత 16 సంవత్సరాల పైబడి క్యాంటిన్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆర్టీసీ కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎఐటియుసి) గౌరవాధ్యక్షులు కే.సి.బాదుల్లా విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక ఆర్టీసీ జోనల్ వర్క్ షాప్ యందు గేటు మీటింగ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాదుల్లా మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసినామని గొప్పలు చెప్పుకుంటున్నారు తప్ప కార్మికులకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని ఆరోపించారు. క్యాంటీన్ ను ప్రవేటు వారికి అప్పజెప్పితే అందులో పని చేసే కార్మికులకు న్యాయం చేయాలని కార్మికులను జోనల్ వర్క్ షాప్ యందు అడ్జస్ట్ చేసి కొనసాగేటట్లు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్షులు పి. సుబ్బరాయుడు, ఆర్టీసీ జోనల్ వర్క్ షాప్ ఔట్సోర్సింగ్ కార్మికుల యూనియన్ నాయకులు విజయ్ కుమార్, రవి, కృష్ణమూర్తి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు దేవి కళాశాల విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-వేంపల్లె: రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు వేంపల్లె దేవి కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారు. శుక్రవారం కడపలో నిర్వహించిన పోటీలకు దేవీ కళాశాల నుంచి మమత, భార్గవిలు హాజరయ్యారు. అత్యంత ప్రతిభ చూడంతో వారిని రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపిక చేశారని కరస్పాండెంట్ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 25,26,27వ తేదీలల్లో విశాఖలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు హాజరవుతారని ఆయన వెల్లడించారు. అక్కడ కూడా విజయం సాధిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. విద్యార్థుల ఎంపిక పట్ల పీడీ రవిశంకర్, ఉపాధ్యాయ బృందం సహచర విద్యార్థులు హర్షం వ్యక్తంచేశారు.

ఉద్యోగులు డిమాండ్స్ గవర్నరు తీరుస్తారా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఎన్‌జీవో హెూమ్ కడపలో విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి డి. రవికుమార్ మాట్లాడుతూ ఏ.పి.యన్‌జివో అసోసియేషన్ ఉద్యోగులకు రావలిసిన డిమాండ్ల సాధన కోసం 72 సంవత్సరాలు నుండి సుధీర్ఘ చరిత్ర కలిగి ఇంతవరకు 11పీఆర్‌సీలు సాధించి, అనేక రాయతీలు పొందారు. ఏపియన్‌జివో అసోసియేషన్ డిమాండ్స్ కాంట్రాక్టు రెగ్యులర్, సిపిస్ రద్దు, జీపీఎఫ్, ఏపీజీఎల్ఐ లోన్ పెండింగ్ వంటి చాలా డిమాండ్స్ సాదించాలి తప్ప ఎవరిని దూషించాల్సిన అవసరం మాకు లేదన్నారు. ఇప్పటికైనా మేలుకొని ఇతర సంఘాలపై ప్రచారం ఆపి డిమాండ్స్ సాధన కోసం పోరాడాలని వ్యక్తిగతంగా మా రాష్ట్ర అధ్యక్షులు, బండి శ్రీనివాస్ రావ్‌ని, ప్రధాన కార్యదర్శి కె.వి. శివారెడ్డిపై దూషణలు మాని డిమాండ్స్ సాధించుకోవాలంటే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, లేదా ముఖ్యమంత్రి పరిష్కరిస్తారు తప్ప గవర్నరు కాదు ఏపీఎన్‌జీవో అసోసియేషన్‌లో అనేక పదవులు అనుభవించి ఇపుడు వెళ్లి విమర్శించడం మంచిదికాదన్నారు. ఈ కార్యక్రమంలో సహ అధ్యక్షులు టి. తిమారెడ్డి, ఉపాధ్యక్షులు బాలపులయ్య, జాయింట్ సెక్రటరీ యన్. రాజశేఖర్, సిటీ అధ్యక్షులు కె.చినయ్య, కార్యదర్శి సైలేశ్వర్ రెడ్డి, సహ అధ్యక్షులు శ్రీనివాసన్, కోశాదికారి నాగార్జున, జాయింట్ సెక్రటరీ పద్మనాభం, రాష్ట్ర కౌన్సెలర్ గౌస్ మోదీన్ పాల్గొన్నారు.

రెండో రోజు జాతీయ కార్యవర్గ సమావేశాలు

విశాలాంధ్ర-అట్లూరు : రెండోవ రోజు అఖిల భారత పంచాయతీ పరిషత్ జాతీయ కార్యవర్గ సమావేశాలు పాట్నాలోని బీహార్‌లో గల విద్యాపతి మార్గ లోని బీహార్ రాష్ట్ర పంచాయతీ పరిషత్ సమావేశ మందిరంలో జరిగినది. ఈ సమావేశానికి సభాధ్యక్షులుగా బీహార్ రాష్ట్ర పంచాయతీ పరిషత్ అధ్యక్షులు బిందెశ్వరి ప్రసాద్ సింగ్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో అఖిలభారత పంచాయతీరాజ్ వ్యవస్థకు సంబంధించి కొన్ని తీర్మానాలు ప్రవేశ పెట్టారు. అఖిల భారత పంచాయతీ పరిషత్ అధ్యక్ష మండలి జాతీయస్థాయిలో వివిధ రాష్ట్రాల అధ్యక్షులతో ఏర్పాటు చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులు దేశవ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలకు ఆలస్యం లేకుండా వచ్చే విధముగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేసి ఆ నిధులను రాష్ట్రాలకు చేరే విధంగా చేయడం జరుగుతుంది. ముఖ్యఅతిథిగా అఖిల భారత పంచాయతీ పరిషత్ కార్యనిర్వాహక అధ్యక్షులు సత్య ప్రకాష్ ఠాగూర్, అఖిల భారత పంచాయతీ పరిషత్ సెక్రెటరీ జనరల్ (న్యూఢిల్లీ) ఎస్ ఎస్ విజయ్ మిశ్రా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీ పరిషత్ అధ్యక్షులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ముల్లంగి రామకృష్ణారెడ్డి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తపు ముని రెడ్డి. జమ్మూ కాశ్మీర్ లేద్దాక్ ఇంచార్జి జూగల్ కిషోర్ గుప్తా, గుజరాత్ నుంచి జయంతి బాయ్ పటేల్, ఉత్తరప్రదేశ్ నుంచి రాష్ట్ర అధ్యక్షులు అశోక్ జోడాన్, హిమాచల్ ప్రదేశ్ అధ్యక్షులు ప్రేమలత ఠాగూర్, ఉత్తరాఖండ్ 20 రాష్ట్రాల పంచాయతీ రాజ్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి అన్ని రాష్ట్రాల పంచాయతీరాజ్ శాఖ మంత్రి, మాజీ మంత్రి వివిధ రాష్ట్రాల పంచాయిలీ పరిషత్ ప్రతినిధులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా కామ్రేడ్ లెనిన్ వర్ధంతి

విశాలాంధ్ర-బద్వేల్ : ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ మాట్లాడుతూ మానవాళికి మహోపకారం చేసిన కామ్రేడ్ లెనిన్ మార్క్సిస్టు సిద్ధాంతాన్ని నిర్దిష్ట పరిస్థితుల్లో నిర్దిష్టంగా అమలుచేయడం ఎలాగో కార్మిక వర్గానికి బోధించాడు లెనిన్. అందుకే మార్క్స్-ఏంగెల్స్ తరువాత మార్క్సిస్టు మహామహోపాధ్యాయునిగా చరిత్రలో చిరస్థాయి స్థానం సంపాదించుకున్నాడాయన. మార్క్సిజం అనే శాస్త్రీయ సిద్ధాంతాన్ని మరో మెట్టు పైకి తీసుకుపోయి దాన్ని ఒక కళగా మార్చాడు లెనిన్. అందుకే లెనిన్ తరువాత మార్క్స్-ఏంగెల్స్ సిద్ధాంతం మార్క్సిజంగా కాక మార్క్సిజం-లెనినిజంగా మారింది. "మా సిద్ధాంతం పిడివాదం కాదు, అది ఆచరణకు కరదీపిక" అన్నారు మార్క్స్- ఎంగెల్స్. సిద్ధాంతానికీ, ఆచరణకూ మధ్య ఉన్న గతితార్కిక సంబంధాన్ని ఆచరణలో చూపించడం ద్వారా అక్టోబర్ విప్లవం సాధించాడు లెనిన్. మార్క్సిజాన్ని గొప్ప కళగా మార్చడమే లెనిన్ మానవాళికి చేసిన మహోపకారం. ఈ కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి జకరయ్య, పట్టణ కార్యదర్శి పి బాలు, సహాయ కార్యదర్శి జి ఎల్ నరసింహ, జిల్లా సమితి సభ్యులు వెంకటరమణ, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి పివి రమణ, కార్యవర్గ సభ్యులు పెంచలయ్య, కే బాబు, సంజీవ్, నాగేష్, సుబ్బరాయుడు, సుబ్రమణ్యం, పాండు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే పాలన : ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ప్రజల వద్దకే పాలన కార్యక్రమాన్ని ఏ ముఖ్యమంత్రి పెట్టని విధంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారని మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పేర్కొన్నారు. చౌదరవారిపల్లె పంచాయతీ పరిధిలోని చౌదరవారిపల్లె బీసీ కాలనీ, గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేపట్టారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే రఘురామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్నా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి రైతులకు సంక్షేమ పథకాలు, డాక్రా మహిళలకు రుణాలు, రైతులకు ఇన్‌పుట్ సబ్సిడి, సచివాలయాలను ఏర్పాటుచేయడం జరిగిందని అన్నారు. ఇంటింటికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వందే అన్నారు. గత తేదేపా ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీ ద్వారా చెప్పిన వారికే పథకాలు వచ్చేవని, ఈ ప్రభుత్వం కులమతాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందించాలన్న లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సోమిరెడ్డిపల్లె సహకార, పరపతి సంఘం చైర్మెన్ సుబ్బారెడ్డి, మండల అభివృద్ధి అధికారి వెంగమునిరెడ్డి, ఈఓపీఆర్డి జాన్‌కెనడి, పంచాయతీరాజ్ శాఖ ఏఈ ప్రతాప్‌రావు, పంచాయతీ కార్యదర్శులు, వైకాపా నాయకులు రాజానాయుడు, చంద్ర ఓబుల్‌రెడ్డి, మణ్యం శంకర్‌రెడ్డి, శేశారెడ్డి కొండ, వెంకటరామిరెడ్డి, దుగ్గిరెడ్డి, బైరి రమణారెడ్డి, రామసుబ్బారెడ్డితో పాటు వివిధ శాఖల అధికారులు, కన్వీనర్లు పాల్గొన్నారు.

వలసపల్లెలో గడపగడపకు ప్రభుత్వం

ప్రతి ఇంటి వద్దకు ఎమ్మెల్యే సుధీర్ సమస్యలువివరించిన జడ్పీటీసీ బాలయ్య



విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని వలసపల్లె గ్రామంలో శనివారం స్థానిక ఎమ్మెల్యే డా.మూలె సుధీర్‌రెడ్డి సారధ్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, ఎర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డితో కలిసి గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే వారి యోగక్షేమాలను విచారించారు. సమస్యలేవైనా ఉన్నాయా అంటూ అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన వాటితో పాటు చెప్పనివి కూడా అమలు చేశామని ఆయన ప్రజలకు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి అందని సంక్షేమ పథకాలకు సంబందించిన కరపత్రాలను ఆయన స్వయంగా స్థానికులకు పంపిణీ చేశారు. గత టీడీపీ ప్రభుత్వ పనితీరుకు ప్రస్తుత వైసీపీ ప్రభుత్వ పనితీరుకు బేరీజు వేసుకొని వచ్చే ఎన్నికల్లో తిరిగి వైసీపీ ప్రభుత్వం ఏర్పాటయ్యేలా తీర్పు ఇవ్వాలని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కోరారు. మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు సచివాలయాల నిధులతో కృషి చేయడం జరుగుతుందన్నారు. అంతకుముందు నాయకులు గ్రామానికి చేరుకోగానే బాణాసంచా పేలుళ్ల, పూలవర్షం కురిపిస్తూ ఆ పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. పలువురు తేనేటి విందు ఏర్పాటు చేశారు. వలసపల్లె స్వగ్రామం కావడంతో కార్యక్రమం ఆద్యంతం ఎమ్మెల్యే వెంట నడిచిన జడ్పీటీసీ బాలయ్య ప్రజా సమస్యలను సుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకెళుతుండడం కనిపించింది. కాగా ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఇన్‌చార్జి మూలె సురేంద్రారెడ్డి, గ్రామ సర్పంచ్ రామచంద్రారెడ్డితో పాటు లక్ష్మీరెడ్డి, మల్లేష్, బయ్యపురెడ్డి, సత్తార్, కెవి సుబ్బారెడ్డి, నిడిజువ్వి రాజారెడ్డి, మార్తల సాంబశివారెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, శివారెడ్డి, జక్కు చెన్నకృష్ణారెడ్డి, మహ్మద్‌రఫీ, మల్లు మోహన్‌రెడ్డి, నాగరాజు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేని విమర్శిస్తే స్థాయి మీకు ఉందా

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక వైఎస్‌ఆర్‌సిపి పార్టీ కార్యాలయం డిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ ఎన్‌వి సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎంసి పుల్లారెడ్డి నగర వైస్ చైర్మన్ మహమ్మద్ సాదిక్‌లు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అనేక సంక్షేమ పథకాల అమలు చేసాం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మా ఎమ్మెల్యేని మీరు విమర్శిస్తే స్థాయి మీకు ఉందా ఉందా అని వారు ప్రశ్నించారు. రాష్ట్రంలో వాస్తవంగా జరిగే విషయాలు మా ఎమ్మెల్యే పి.రవిరెడ్డి ఎప్పటికప్పుడు ప్రజల కోసం కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక విమర్శించటం చాలా హాస్యాస్పదమన్నారు. విమర్శించే ముందు రాష్ట్రంలో రైతు బరోసా కేంద్రాల ద్వారా జరుగుతున్న సేవలు తెలుసుకోవాలని ఆ పార్టీ వారికి ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో 4వార్డు కౌన్సిలర్ నిఖిల్, నారపరెడ్డి, చెప్పలి సుబ్బారెడ్డి, రవిశంకర్, మాజి జడ్పీటీసీ మస్తానయ్య, మార్కెట్ సభ్యుడు మర్రి సుబ్బన్న తధితరులు పాల్గోన్నారు.

కెఎస్‌ఆర్‌ఎం పూర్వ విద్యార్థుల సందర్శన



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర శివారులోని కెఎస్‌ఆర్‌ఎం ఇంజనీరింగ్ కళాశాలలో 1999- 2003 బీటెక్ (ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ ఇంజనీరింగ్) బ్యాచ్ పూర్వ విద్యార్థులు శనివారం కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము దేశ, విదేశాలలో ఉన్నత రంగాలలో స్థిరపడ్డామని, కళాశాలలో చదివినందుకు గాను ఎంతో గర్వకారణంగా ఉందని, కళాశాల యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అనంతరం అప్పటి జ్ఞాపకాలు తీపి గుర్తు చేసుకుని ఒకరినొకరు ఆప్యాయంగా, ఆత్మీయంగా పలకరింపు చేసుకుని స్మరించుకుంటూ సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోశాధికారి కరస్పాండెంట్ కందుల రాజేశ్వరమ్మ, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) , ప్రధాన చార్యులు డాక్టర్ వివిఎస్‌ఎస్ మూర్తి, కళాశాల అలుమ్ని కోఆర్డినేటర్ ఆచార్య టి. కిరణ్ కుమార్, సుధ, కళాశాల అలుమ్ని డీన్ డాక్టర్ టి. కిరణ్ కుమార్, రవి ఛంద్ర, వివిధ విభాగాల కోఆర్డినేటర్లు పాల్గోన్నారు.

ప్రతి ఒక్కరూ ధ్యానం చేయడం అలవర్చుకోవాలి



విశాలాంధ్ర - పులివెందుల : ప్రతి ఒక్కరూ ధ్యానం చేయడం అలవరచు కోవాలని బ్రహ్మకుమారి ఈశ్వరీయ సంస్థ ఓం శాంతి రాధిక అక్కయ్య కోరారు. స్థానిక జేఎన్టీయూ కళాశాలలో శనివారం ఏర్పాటుచేసిన రాజయోగం ధ్యాన శిక్ష కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనను తాను తెలుసుకొని తన అభివృద్ధికి మార్గం సుగమం చేసుకోవటమే రాజయోగం అన్నారు. ఏకాగ్రత సాధించాలి అంటే ప్రతినిత్యం కనీసం 15 నిమిషాలు ధ్యానం చేయడం అలవరచుకోవాన్నారు.ధ్యానం వలన శారీరక మరియు మానసిక ఆరోగ్యం మెరుగవుతుందని విద్యార్థులకు విన్నవించారు. సులభంగా వివిధ రకాల ధ్యాన పద్ధతులను వివరించారు. ప్రస్తుత పరిస్థితులలో విద్యార్థులు విపరీతమైన ఒత్తిడికి మానసిక క్షోభకు సులభంగా గురి అవుతున్నారని వీటిని అధిగమించాలి అంటే ధ్యానమే ముఖ్యమార్గమని పేర్కొన్నారు. ఒక్క మాటలో చెప్పాలి అంటే ధ్యానం సర్వరోగ నివారని, సకల దుఃఖ పరిహారిణి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జివిఎస్ ఎస్ రాజు, వైస్ ప్రిన్సిపల్ రమణారెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

జాతీయ సెమినార్‌కు ఉప ముఖ్య మంత్రికి ఆహ్వానం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఈ నెల 29న విజయవాడలో నిర్వహించనున్న జాతీయ స్థాయి ఉర్దూ సెమినార్, కవి సమ్మేళనంకు ముఖ్య అతిథిగా ఉపముఖ్య మంత్రి ఎస్‌బి అంజాద్‌బాషాకు సెమినార్ కన్వీనర్ అబ్దుల్ గనీ, రూట వ్యవస్థాపకులు సయ్యద్ హిదాయతుల్లా, రాష్ట్ర సమన్వయకర్త ముహమ్మద్ అయ్యూబ్‌లు ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రెండో అధికార భాష ఉర్దూకు మహర్దశ కల్పించే ఉద్దేశంతో జాతీయ స్థాయి సెమినార్‌ను నిర్వహిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందించి ఉర్దూ విద్యా సంస్థలకు పూర్వ వైభవం కల్పించాలని కోరారు. ఉప ముఖ్య మంత్రి అంజాద్ బాషా స్పందిస్తూ ఉర్దూ విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉర్దూ విద్యా సంస్థలకు మహర్దశ కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కడప నియోజకవర్గ ఇంచార్జి ఎస్‌బి అహ్మద్‌బాషా పాల్గొన్నారు.

కేపటీ ఫలితాలలో శ్రీ చైతన్య ప్రభంజనం



విశాలాంధ్ర -కడప కార్పొరేషన్ : దేశవ్యాప్తంగా కేపటీ ఒలంపియాడ్ వారు 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు మ్యాథ్స్, ఫిజిక్స్ కెమిస్ట్రీ ఒలింపియాడ్ల పరీక్షలు నిర్వహించగా వారు ప్రకటించిన ఫలితాలలో 4500 మంది విద్యార్థులకు క్యాష్ అవార్డులను ప్రకటించగా అందులో అత్యధికంగా 2311 క్యాష్ అవార్డులను (51%) మొత్తం 25000 మెడల్స్ ప్రకటించగా అందులో 12860 (51%) మెడల్స్‌ను శ్రీ చైతన్య విద్యార్థులే సాధించారనిశ్రీ చైతన్య స్కూల్ డైరెక్టర్ సీమ తెలిపారు. అదేవిధంగా మొత్తం 50,00,000 ల ప్రైజ్ మనీను ప్రకటించగా 26,06,000 (52%) ప్రైజ్ మనీను తమ విద్యార్థులే గెలుపొందారని ఆమె తెలిపారు. కడప జోన్ నుండి 74 మంది విద్యార్థులు క్యాష్ అవార్డులను, 303 మంది విద్యార్థులు మెడల్స్‌ను మొత్తం 78,000 ప్రైజ్‌మనీని తమ విద్యార్థులే గెలుపొందారని ఎ.జి.ఎమ్. రమణయ్య తెలిపారు. దేశవ్యాప్తంగా మరే ఇతర విద్యాసంస్థ ఇంతటి ఫలితాలను సాధించలేదని, ఈ ఫలితాలు ద్వారా భారతదేశంలో శ్రీ చైతన్య యే నెం.1 అని మరో మారు నిరూపించిందని శ్రీచైతన్య విద్యాసంస్థల వ్యవస్థాపకులు డా. బి.ఎస్. రావు తెలిపారు. ఈ ఫలితాలను సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ఆయన అభినందనలు తెలిపారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ, రీసెర్చ్ ఓరియెంటెడ్ టీచింగ్ మెథడాలజీ, సి-ఐపియల్, యమ్.పి.యల్., ఐకాన్, సి-బ్యాచ్ మరియు మెడికాన్ వంటి పటిష్ఠమైన అకడమిక్ ప్రోగ్రామ్స్ వలన మాత్రమే ఇలాంటి అద్భుత ఫలితాలు సాధ్యమవుతున్నాయని శ్రీ చైతన్య స్కూల్ డైరెక్టర్ సీమ తెలిపారు.

రామరాజ్యంలా జగన్ పాలన

విశాలాంధ్ర-గాలివీడు:రామరాజ్యంలా జగన్ పాలన సాగుతోందని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు,ఎంఎల్ఏ గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు.శనివారం గాలివీడు మండలం గరుగుపల్లె గ్రామ పరిధిలో రెండవ రోజు నక్కలవాండ్ల పల్లె,ముద్దప్పవారి పల్లె,పెద్దపల్లె,పూజలవాండ్లపల్లె,ఇడపలచేని పల్లె,చామకూరి వాండ్లపల్లెలలో గడప గడప కు మన ప్రభుత్వంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మూడన్నర ఏళ్లలో మిగిలిపోయే సువర్ణఘట్టాన్ని సీఎం జగన్ ఆవిష్కరించారన్నారు.అర్హతే ఆధారంగా ప్రజల చెంతకే సంక్షేమం, అభివృద్ధి పథకాలను అందిస్తున్నారన్నారు. ఇడపలచేని పల్లెలో డ్రైనేజీ నీటి పనులు 45 రోజుల్లో పూర్తి చేయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.వీధిలో ఉన్న పల్లె ట్రాన్స్ఫార్మర్స్ ను వెంటనే పక్కకి మార్చాలని అధికారులు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ జల్లా సుదర్శన్ రెడ్డి,మార్కెట్ కమిటీ ఛైర్మన్ కర్ణపు విశ్వనాధ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆవుల నాగ భూషణ్ రెడ్డి,మాజీ ఎంపీపీ బండి చిన్న రెడ్డి,మండల మైనార్టీ నాయకులు ఎస్.కె,సర్పంచ్ లు ఉమా పతి రెడ్డి,చెన్న కేశవ రెడ్డి,చింతం రెడ్డి జానకమ్మ,ఉమా ప్రభాకర్,క్రిష్ణా రెడ్డి,రాష్ట్ర వైసీపీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గుమ్మా అమర్నాధ్ రెడ్డి,వైసీపీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

అంబకపల్లెలో నాకాబందీ

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలంలోని అంబకపల్లి గ్రామంలో జిల్లా ఎస్.పి కె.కె.ఎన్ అన్బు రాజన్ అలాగే జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి పూజితల ఆదేశాల మేరకు పులివెందుల రూరల్ సి.ఐ బాలమద్దిలేటి, పులివెందుల ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ రామాంజనేయులు, లింగాల ఎస్.ఐ రుషికేశ్ రెడ్డి, సింహాద్రిపురం ఎస్ఐ సునీల్ కుమార్ రెడ్డి, తొండూరు ఎస్.ఐ హోసనుమంతు, పులివెందుల ఎన్ఫోర్స్మెంట్ సబ్ ఇన్స్పెక్టర్ కళ్యాణ్ కుమార్ సిబ్బందిల ఆధ్వర్యంలో శనివారం నాకాబందీ నిర్వహించారు. గ్రామంలోని అనుమానాస్పద ప్రాంతంలో తనిఖీలు నిర్వహించారు.

ఎంపీడీవో కార్యాలయంలో పిహెచ్‌సి:ఎంపిపి

విశాలాంధ్ర - చెన్నూరు : మండలంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పీహెచ్సీ కమిటీ చైర్మన్, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, డాక్టర్ చెన్నారెడ్డిలు పేర్కొన్నారు. శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ కేఓఆర్ కాలనీలో సామాజిక ఆరోగ్య కేంద్రంలోనె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉండేదని ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి సహకారంతో, చొరవ తీసుకొని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి సోమవారం చర్మవ్యాధుల డాక్టర్, జనరల్ మెడిసిన్ డాక్టర్ అందుబాటులో ఉంటారని, ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని మండలంలోని అందుబాటులో ఉండే ప్రజలు ఉపయోగించుకోవాలని వారు కోరారు.

అభివృద్ధి పనుల పరిశీలన

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పులివెందుల పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను శనివారం వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్‌లు శనివారం పరిశీలించారు. ఆ మేరకు వారు రంగనాథస్వామి సమీపంలోని కూరగాయల మార్కెట్ ఆధునీకరణ పనుల పురోగతిని తెలుసుకున్నారు. అదే విధంగా అక్కడి సమీపంలోని వైఎస్సార్ మెమోరియల్ పార్కును పరిశీలించారు. కూరగాయల మార్కెట్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అలాగే పార్కు కూడా ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచాలని వారు సిబ్బంది ఆదేశించారు. వారి వెంట మున్సిపల్ కమిషనరు నరసింహారెడ్డి, డీఈ గురప్పయాదవ్, టౌన్‌ప్లానింగ్ అధికారి అజయ్‌కుమార్ ఉన్నారు.

ఇంటి పట్టాలు వెంటనే ఇవ్వాలి

విశాలాంధ్ర-కొండాపురం: గండికోట ప్రాజెక్టు నిర్మాణం వల్ల ముంపునకు గురైన గ్రామాల ప్రజలకు ప్రభుత్వం కల్పించిన పునరావాసా కాలనీలలో ఇళ్లు నిర్మించుకొని సుమారు 13సంవత్సరాలు కావస్తున్న నేటికి ఇంటి యజమానికి హక్కుగా ప్రభుత్వం ఇవ్వాల్సిన ఇంటి పట్టాలు ఇంతవరకు ఇవ్వకపోవడం శోచనీయం అని తెలుగుదేశం పార్టీ మండల యువనాయకుడు గోరుశెట్టి బాబు పేర్కొన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇంటి పట్టాలు ఇవ్వాలని, మొదటి విడత 14గ్రామాలకు ఇవ్వాల్సిన రూ.3.25లక్షలు ప్యాకేజీ ఇవ్వాలని, అదేవిధంగా పునరావాసా కాలనీలలో మౌళిక వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, రామనాధరెడ్డి, బాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన

విశాలాంధ్ర-కడప క్రైం : రోడ్డు భద్రతపై నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యాచరణలో భాగంగా జిల్లా ఎస్పీ అన్బురాజన్ ఆదేశాల మేరకు పోలీసులు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా కడప నగరంలోని మహవీర్ సర్కిల్, శంకరాపురం వద్ద ఉన్న టాక్సీ స్టాండ్‌లో ఆటో డ్రైవర్లు, టాక్సీ డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలను పాటించాలని ట్రాఫిక్ ఎస్.ఐలు వెంకటయ్య, సుబ్రమణ్యం అవగాహన కల్పించారు. ప్రయాణికులతో మర్యాదగా వ్యవహరించాలని, ఓవర్ లోడ్‌తో ప్రయాణించారదని, ప్రయాణిస్తున్నప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని వారికి అవగాహన కల్పించారు.

24న యువజనోత్సవం

విశాలాంధ్ర-పోరుమామిళ్ళ : ఈ నెల 24వ తేదీ మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యువజనోత్సవం నిర్వహిస్తున్నట్లు వివేకానంద ఫౌండేషన్ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి తెలిపారు. యువతకు మానవతా విలువలపై చైతన్యం కలిగించేందుకు ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణురాలు డి.స్వర్ణలత, సమాజ సేవకులు రాజోలి శ్రీధర్ రెడ్డి, డాక్టర్ మార్కారెడ్డి, చిత్తా రవిప్రకాష్ రెడ్డిలు హాజరై ప్రసంగిస్తారని తెలిపారు. ప్రతిభావంతులైన యువతకు ప్రశంస పత్రాలు, బహుమతులు, కళాశాలకు ఒక కంప్యూటర్ ను వితరణ చేయునట్లు రామకృష్ణా రెడ్డి తెలిపారు.

ఆర్టీసీ బస్సు ఆటో ఢీకొని ఆటో డ్రైవర్ తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-రామాపురం : కర్నూలు- చిత్తూరు40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం బండపల్లి పంచాయతీ విఆర్ కాలేజ్ రోడ్డు వద్ద శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ బస్సు ఆటోను ఢీకొని ఆటో డ్రైవర్ కు చివరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల కథన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రాయచోటి పట్టనికి చెందిన ఆటో డ్రైవర్ ఏపీ 39టీఈ 8468 నెంబర్ గల ఆటో రామాపురం వైపు నుంచి వి ఆర్ కాలేజీ వైపు రోడ్డు దాటుతూ ఉండగా రాయచోటి డిపోకు చెందిన ఏపీ04 జడ్ 8468 నెంబర్ గల ఆర్టీసీ బస్సు రాయచోటి వైపు నుంచి కడప వైపు వెళుతున్న ఆటోను ఢీకొంది. ఈ సంఘటనలో ఆటో డ్రైవర్ కు తీవ్ర రక్త గాయాలు అయ్యాయి. సంఘటన స్థలానికి లక్కిరెడ్డిపల్లి సీఐ వరప్రసాద్ చేరుకొని తీవ్రంగా గాయ పడిన వ్యక్తిని చికిత్స నిమిత్తమై 108 వాహనంలో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయ పడిన ఆటో డ్రైవర్ వివరాలు తెలియాల్సి ఉంది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నట్లు ఎస్సై తెలిపే కొండారెడ్డి తెలిపారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా

నిరసన దీక్షను జయప్రదం చేయండి :సిపిఐ, ఎఐటియుసి పిలుపు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ రాజంపేట ఆర్డీఓ కార్యాలయం వద్ద ఈనెల 24 న మంగళవారం రోజు సిపిఐ, ఎఐటియుసి ఆధ్వర్యంలో చేపట్టే నిరసన దీక్ష ను జయప్రదం చేయాలని ఎఐటియుసి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు టి రాధాకృష్ణ, సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు పిలుపునిచ్చారు. సిపిఐ అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి మహేష్, నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కన్వీనర్ కేశం ప్రసాద్, సహాయ కార్యదర్శి కృష్ణ చైతన్య,ఎపిఎండిసి ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ పోకూరు మురళి, సిపిఐ మండల కార్యదర్శులు దార్ల రాజశేఖర్ (కోడూరు), గానుగపెంట ఆదినారాయణ,అంగన్ వాడి యూనియన్ జిల్లా కో కన్వీనర్ నంద్యాల సరోజమ్మ, మండల సహాయ కార్యదర్శి గంగాపూరి సుధాకర్ తదితరులు పాల్గొని వాల్ పోస్టర్లు విడుదల చేసిన వారిలో ఉన్నారు.

రామచంద్రయాదవ్ కు వై ప్లస్ కేంద్ర భద్రత

ఢిల్లీ నుంచి పుంగనూరుకు చేరుకున్న సాయుధ బలగాల భద్రత

విశాలాంధ్ర-మదనపల్లి: రామచంద్రయాదవ్ కు కేంద్ర ప్రభుత్వం అరుదైన వై ప్లస్ కేటగిరి భద్రత కల్పించింది. చిత్తూరు జిల్లా పుంగనూరుకు చెందిన రామచంద్ర యాదవ్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేస్తూ, సేవా కార్యక్రమాలు చేపట్టడాన్ని ఓర్వలేక అధికార పార్టీ నాయకులు పోలీసులు, రెవెన్యూ అధికారుల ద్వారా అడ్డుకోవడం జరుగుతోంది. 2022 డిసెంబర్ 4వతేదీ వివిధ రంగాల రైతులకు జరుగుతున్న అన్యాయాలు, దోపిడీలు, సమస్యలపై సదుంలో రైతుభేరి బహిరంగసభ నిర్వహించకుండా పోలీసులు వివిధ కారణాలు చూపుతూ అడ్డుకున్నారు. పుంగనూరులో రైతుభేరిని అడ్డుకోవడం అలాంటి అనేక సంఘటనలు జరిగాయి. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుంగనూరులో అంబేద్కర్ రాజ్యాంగం అమలు చేయకుండా ఆయన రాజ్యాంగాన్ని అమలు చేస్తూ, సమాంతర ప్రభుత్వాన్ని నడుపుతున్నారని ఈనెల11వ తేదీ న్యూఢిల్లీలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాని కలవడం జరిగింది. కేంద్ర సాయుధ పోలీసులు, కమాండోలతో ఇంటి వద్ద స్కానింగ్ భద్రత, దేశంలో ఎక్కడ పర్యటించినా రామచంద్ర యాదవ్ కు రక్షణలో 24 గంటలు భద్రతా విధులు నిర్వహిస్తారు. న్యూఢిల్లీ నుంచి వై ప్లస్ కేటగిరీకి చెందిన భద్రత సాయుధ పోలీసులు పుంగనూరుకు చేరుకున్నారు.

విద్యుత్ సంస్కరణలను రద్దు చేయాలి:సిపిఐ



విశాలాంధ్ర - రైల్వేకోడూరు : కార్పొరేట్ దిగ్గజాలకు లబ్ధి చేకూర్చే విద్యుత్ సంస్కరణలను వెంటనే రద్దు చేయాలని సిపిఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు డిమాండ్ చేశారు. సిపిఐ పార్టీ కార్యాలయంలో సుధాకర్ అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్తు వినియోగదారులకు ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లు అమర్చాలనే ప్రతిపాదనను విరమించుకోవాలన్నారు. ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వం అనుసరిస్తున్న రాజ్యాంగ విరుద్ధ చర్యలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఏఐటియుసి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు తుమ్మల రాధాకృష్ణ, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మహేష్, ఏఐటియుసి ఏపీఎండిసి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మురళి, కృష్ణ చైతన్య, ఏఐటియుసి ఏరియా కార్యదర్శి ఎం గంగాధర్, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కన్వీనర్ కేశం ప్రసాద్, సిపిఐ పెనగలూరు మండల కార్యదర్శి ఆదినారాయణ, కోడూరు మండల కార్యదర్శి డి రాజశేఖర్, పుల్లంపేట వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు వై సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ రాత పరీక్షకు భారీ బందోబస్తు:ఎస్పీ

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లె సబ్ డివిజన్ పరిధిలోని రేపు జరగబోయే పోలీసు కానిస్టేబుల్ ప్రాథమిక వ్రాత పరీక్ష సందర్భంగా అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని మదనపల్లి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ కేశప్ప తెలియజేశారు. పరీక్షా కేంద్రాల వద్ద మన పోలీసు సిబ్బంది క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని ఎట్టి పరిస్థితులలోనూ పరీక్ష హాల్లోనికి పోలీసు సిబ్బంది వెళ్లడానికి అనుమతి లేదని.పరీక్ష రాసే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా వారికి తగు సహాయ అందించాలని ఆయన సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద 108 వాహనాన్ని సిద్ధంగా ఉంచామని.పోలీసు కానిస్టేబుల్ ప్రాథమిక రాత పరీక్ష బందోబస్తు సందర్భంగా ముగ్గురు డిఎస్పీలు నలుగురు ఇన్స్పెక్టర్లు 25 మంది ఎస్ఐలు 37 మంది హెడ్ కానిస్టేబుళ్లు 60 మంది కానిస్టేబుళ్లు 118 మంది మహిళా పోలీసులు మొత్తం 275 మందిని బందోబస్తు ఏర్పాట్ల కోసం నియమించడం జరిగిందని సబ్ డివిజన్ పరిధిలోని మొత్తం పరీక్ష కేంద్రాలకు నోడల్ ఆఫీసర్గా తాను వ్యవహరిస్తానని డీఎస్పీ తెలియజేశారు ఈ బందోబస్తు ఏర్పాట్లలో జరిగిన సమావేశంలో మదనపల్లి టూ టౌన్ సిఐ ఎస్ మురళీకృష్ణ తాలూకా సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ సత్యనారాయణ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివాంజనేయులు మొలకలచెరువు సర్కిల్ ఇన్స్పెక్టర్ సాదిక్ అలీమరియు సబ్ డివిజన్లోని ఎస్సైలు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు పంపిణీ

విశాలాంధ్ర-కలికిరి: స్థానిక మండల కేంద్రంలోని ఆదీస్ ఇండియన్ పబ్లిక్ స్కూల్ నందు శనివారం నాడు వేమన ఫౌండేషన్ అధ్యక్షులు అసిపిరెడ్డి హరినాధ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక మండల విద్యాశాఖ అధికారి ఆదీస్ ఇండియన్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ వై. ఆదినారాయణ రెడ్డి, శ్రీమతి సుజాత అధ్యక్షతన ప్రజాకవి వేమన జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పెన్షనర్స్ అసోసియేషన్ కలికిరి ప్రెసిడెంట్ సురేంద్రనాథ్ రెడ్డి, వేమన ఫౌండేషన్ సమన్వయకర్తగా జరుగుమల్లి వీరయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ వై. ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ అలతి అలతి పదాలతో సామాన్య మనిషి సైతం అర్థం చేసుకునే విధంగా పద్యాలను రచించిన మహాకవి వేమనను కొనియాడారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సురేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ గొప్ప సంఘసంస్కర్త, ప్రజాకవి అని కొనియాడారు. వేమన ఫౌండేషన్ సమన్వయకర్త జరుగుమల్లి వీరయ్య మాట్లాడుతూ వేమన తన రచనల ద్వారా సమాజాన్ని చైతన్య పరిచిన అభ్యుదయ వాది, తెలుగు సాహిత్యంలో తన పద్యాల ద్వారా చరిత్ర సృష్టించి చిరస్థాయిగా నిలిచిన మహాకవి, చిరస్మరణీయుడు వేమన అని కొనియాడారు. వేమన ఫౌండేషన్ అందించిన బహుమతులను వై. ఆదినారాయణ రెడ్డి సుజాత , సురేంద్రనాథ్ రెడ్డి, జరుగమల్లి వీరయ్య, స్థానిక ఉపాధ్యాయులచే విద్యార్థులకు పంపిణీ చేశారు.

ప్రజానాట్యమండలి క్యాలెండర్లు ఆవిష్కరణ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఆంధ్రప్రదేశ్ ప్రజారాజ్య మండలి క్యాలెండర్లను రాయచోటిలో శనివారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి నరసింహులు, ప్రజానాట్యమండలి జిల్లా ఇన్చార్జి బుక్కే విశ్వనాథ నాయక్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ మచ్చు భాస్కర్,క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళ కళ కోసం కాదు కళ కాసుల కోసం కాదు కళా ప్రజల సమస్యల గొంతుగా వినిపించే ప్రజానాట్యమండలి అని, ఈ రోజుల్లో విద్యార్థి యువజన కర్షక కార్మిక కమ్యూనిస్టులు పోరాటాలు చేస్తున్నారంటే ప్రజానాట్యమండలి కూడా అగ్రగామిగా ఉన్నదని తెలిపారు. అందులో భాగంగానే వివిధ ప్రాంతాలలో వీధి నాటకాలు భరతనాట్యం, సత్య హరిచంద్ర నాటకాలు, డప్పు కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ నాయకులు శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, రైతు సంఘం నాయకులు రంగారెడ్డి, మహిళా సమైక్య నాయకురాలు సుమిత్ర, అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ వెంకటేష్, ప్యారి, అశోక్ తదితరులు పాల్గొన్నారు

ఆర్థిక ప్రగతి లక్ష్య సాధన దిశగా బ్యాంకర్లు కృషి చేయాలి:కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: బ్యాంకర్లు ప్రభుత్వ లక్ష్య సాధన దిశగా పనిచేసి జిల్లా ఆర్థిక ప్రగతిలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ బ్యాంకు అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో పీఎంఈజీ పి, 6వ విడత జగనన్నతోడు లబ్ధిదారులకు రుణాలు మంజూరు పై జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ బ్యాంకర్లుతో డిసిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... జగనన్న తోడు పథకంలో భాగంగా వీధుల్లో చిరు వ్యాపారులు, చేతివృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారికి పెట్టుబడి కింద బ్యాంకుల ద్వారా రూ.10 వేలు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలన్నారు. జగనన్న తోడు పథకంలో వచ్చే దరఖాస్తులను బ్యాంకులు వీలైనంత త్వరగా పరిష్కరించి, మీకు ఇచ్చిన రుణ లక్ష్యాలు సాధించాలన్నారు. జగనన్నతోడు 6వ విడతకు సంబంధించి జిల్లాలో అర్బన్ ప్రాంతాలలో 3230 మంది, రూరల్ ప్రాంతాలలో 11950 మంది లబ్ధిదారులకు జగనన్న తోడు రుణాలు మంజూరు చేయాల్సి ఉందన్నారు. కావున జిల్లాలోని వివిధ బ్యాంక్ మేనేజర్లు మీకు ఇచ్చిన టార్గెట్ ను పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు. జగనన్న తోడు పథకంలో రుణం పొంది సకాలంలో చెల్లించిన వారికి అదనంగా వేయి రూపాయలు వరకు రుణం ఇచ్చేందుకు బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలన్నారు. అవకాశం ఉంటే వీలైనంత ఎక్కువ మందికి రుణాలు ఇవ్వాలన్నారు. జగనన్నతోడు ద్వారా లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఈ పథకానికి సంబంధించి వచ్చిన ధరఖాస్తులను పరిశీలించి అర్హులందరికీ రుణాలను మంజూరు చేయాలన్నారు. పీఎంఈజిపి పథకంలో భాగంగా జిల్లాలో జగనన్న హౌసింగ్ ఇల్ల నిర్మాణాలు మరింత వేగవంతంగా పూర్తి చేసేందుకు సెంట్రింగ్ చేసే వారికి మండలానికి ఒకరికి తప్పకుండా 10 లక్షల రూపాయలు రుణం ఇవ్వాలని బ్యాంకర్లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రుణ ప్రణాళికలో నిర్దేశించిన మేరకు ఆయా రంగాలకు త్వరితగతిన రుణాలు మంజూరు చేసేందుకు బ్యాంకర్లు సహకరించి అన్నమయ్య జిల్లాను అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేశ్వర రెడ్డి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగరాజ, డిఆర్డిఏ పిడి సత్యనారాయణ, బ్యాంక్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీలో జరిగి అవినీతిపైన బహిరంగ విచారణ చేయించాలి:సిపిఐ

విశాలాంధ్ర-మదనపల్లి : మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ నందు జరిగిన అవినీతిపైన విచారణ జరిపించాలని సిపిఐ మదనపల్లి పట్టణ సమితి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కృష్ణప్ప మాట్లాడుతూ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి నందు 1 కోటీ 25 లక్షలు రూపాయలు అవినీతి జరిగిందని, వార్తలు వెలువడుతున్నాయని దీనిపైన వెంటనే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లుగా విధులు నిర్వహిస్తూ ప్రైవేట్ క్లినిక్ నడుపుతూ అక్కడ వైద్యం చేసిన పేషెంట్లకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ పథకం క్రింద బిల్లులు పెట్టి కోట్ల రూపాయలు లూటీ చేస్తున్నారని ఆరోపణ చేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబ శివ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీకి వచ్చే ఇన్సెంటివ్ లో కూడా అవకతవకలు జరుగుతున్నాయని, ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే స్టాఫ్ అందరూ సిండికేటై వాటాలు పంచుకుంటున్నారని ఆరోపణలు వెలువడుతున్నాయని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం పేషంట్లు వస్తే వారిని స్కానింగ్ లకు ప్రైవేట్ సెంటర్లకు రెఫర్ చేస్తున్నారని, స్కానింగ్ సెంటర్ యజమానులతో ప్రభుత్వ డాక్టర్లు మామూళ్లు తీసుకొంటున్నారని అన్నారు.ఆరోగ్యశ్రీ క్రింద పేసెంట్లకు బిల్లులు పెడుతూ భోజనం మాత్రం స్టోర్ బియ్యలతో వండి నాసిరక మైన భోజనం పెడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బహిరంగ విచారణ జరిపించి, అవినీతి పాల్పడిన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ఆసుపత్రి ముందు దీక్షలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చంద్రశేఖర్, దేవ,తిరుమల, సూరి, రవి, నవీన్, రెడ్డి,శోభ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన జడ్జి

విశాలాంధ్ర-నందలూరు :: నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని శనివారం జూనియర్ సివిల్ జడ్జ్ కే. లత ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవంబర్ 5 న, ఎనిమిదవ తరగతి విద్యార్థినీ పాఠశాల నందు భోజనం బాగాలేదని ఫిర్యాదు చేయగా ఆ ఫిర్యాదు పి ఎల్ సి నెంబర్ 48/2022 గా నమోదు చేశామని అన్నారు. ఇందులో అధికారులు అందరికీ పాఠశాలలు తనిఖీ చేసి రిపోర్ట్ ఇవ్వమని ఆదేశించినట్లు తెలిపారు. ఇందులో భాగంగానే అధికారులు పాఠశాలలు తనిఖీ చేసి మధ్యాహ్నం భోజనం లో ఉన్న లోటు పాటలను సర్దుబాటు చేసి కోర్టు నందు రిపోర్టు ఫైల్ చేశారు. ఆ పి ఎల్ సి లో భాగంగా మధ్యాహ్నం భోజనాన్ని మెనూ ప్రకారం భోజనం ఉందా లేదా అని పరిశీలించినట్లు తెలిపారు.అనంతరం రిజిస్టర్ ని తనిఖీ చేశారు. మెనూ ప్రకారం కరివేపాకు రైస్, చక్కెర పొంగలి, పప్పు, పులుసు బాగా ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు. పిల్లలతో మాట్లాడుతూ మీకు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

బేటి బచావో భేటీ పడావో

విశాలాంధ్ర -చిట్వేలి : మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో ఈ నెల 16 సోమవారం నుండి 24 మంగళవారం వరకు బాలికలను రక్షించండి బాలికలను చదివించండి అంటూ ఆడపిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ఇంఛార్జి సూపర్వైజర్ సుదమని సబ్బలక్షుమ్మ అంగన్వాడీ టీచర్స్ రాధమ్మ సచివాలయం పోలీస్ అమరావతి శారద, ప్రధానోపాధ్యా యుడు కమటం వెంకటేశ్వర్లు, తల్లితండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

15 మంది రోగులకు న్యూట్రిషన్ ఫుడ్ పంపిణీ

విశాలాంధ్ర -లక్కిరెడ్డిపల్లి : రాయచోటి లైన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో లైన్ శ్యామసుందర్ రెడ్డి ఆర్థిక సహాయంతో శనివారం లక్కిరెడ్డిపల్లి లోని కమ్యూనిటీ ఆసుపత్రిలో 15 మంది టీవీ రోగులకు న్యూట్రిషన్ ఫుడ్ అందజేశారు. లైన్స్ క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో రెండు నెలల నుంచి 60 మంది టీబీ రోగులకు న్యూట్రిషన్ ఫుడ్ అందజేస్తున్నామని దాతలు శ్యామసుందర్ రెడ్డి కీర్తి రెడ్డి ఆర్థిక సౌజన్యంతో ఈ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ఇంకా మూడు నెలల పాటు ఈ పౌష్టికాహారాన్ని క్షయ వ్యాధిగ్రస్తులకు వ్యాహారాన్ని అందిస్తామన్నారు. ఈ ఆహారం విలువ ఒక్కొక్క ప్యాకెట్ 600 రూపాయలు అవుతుందని ఇంకా మరి కొంతమందికి అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ నీలోఫర్ బేగం, జీవన్ కుమార్, హరిష్ చంద్ర, డాక్టర్ సుభాషిని, ల్యాబ్ టెక్నీషియన్ ప్రసాద్, యూనిట్ సూపర్వైజర్ హరి హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

పాడి ఉత్పత్తులను పెంచండి:ఎంపీడీవో

విశాలాంధ్ర-రామాపురం : గ్రామాల్లోని పాడి ఉత్పత్తులను గణనీయంగా పెంచాలని పాడి రైతులకు ఎంపీడీవో హైదర్‌వల్లి సూచించారు. మండలంలోని కల్పనాయుని చెరువులో శనివారం జగనన్న పాల వెల్లువ కార్యక్రమం పై రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో పాలు ఉత్పత్తి పెంచేందుకు పాడి రైతులను గుర్తించి పాలు ఉత్పత్తి వినియోగం గురించి రైతులకు వివరించారు. పాల సేకరణ దర్శలింపులో పూర్తి పారదర్శకత పాడి రైతులకు లభిస్తుంది అన్నారు. అప్లికేషన్ ద్వారా వారి సొంత మొబైల్‌లో వారి పాల వివరాలతో కూడిన సమాచారం ఎల్లప్పుడూ లభిస్తుంది అన్నారు. మహిళా డైరీ సహకార సంఘాల ద్వారా ఎండీఎస్ఎస్ కొంతకాలం ఆయన తర్వాత దానా మరియు పాడిపశువుల ఆరోగ్య సేవలు వంటి ఇతర సేవలను కూడా రైతులు పొందవచ్చు అన్నారు. గ్రామంలోని పాడి రైతులను గుర్తించి ఎంపిక చేసి వారితో బ్యాంక్ అకౌంట్ ప్రారంభించాలన్నారు.పాడి రైతులను సంఘం ఏర్పాటు చేసి సంఘానికి సంబంధించి కార్యదర్శిని కూడాఎంపిక చేయాలన్నారు. పాడి రైతులు పాల కేంద్రానికి పాలు తీసుకుని వస్తే పాలను కొలతలు ధర నిర్ణయిస్తారు అన్నారు. రైతుల నుండి తీసుకున్న పాలను ఆ సంఘ కార్యదర్శి ఆమూల్ డైరీ పాల కేంద్రానికి తరలిస్తారన్నారు. పశువులను పెంచుకొని రైతులకు జీవనోపాధి చేసు కొనుటకు పశువుల రుణాలు కోసం ప్రభుత్వం బ్యాంకు నుండి రుణాలు ఇప్పిస్తుందన్నారు. పశువులు కావలసినవారు దరఖాస్తు చేసుకుంటే వారికి రుణాలు ఇప్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి ఉషారాణి. మండల వైద్య అధికారి సరోజ కీర్తన ఏపిఎం రెడ్డమ్మ. సర్పంచ్ అంజనేయులు. ఎంపీటీసీ. రూట్ ఆఫీసర్లు సురేష్ కుమార్. సీసీలు. సచివాలయ సిబ్బంది. రైతులు. మహిళలు. రైతులు. ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన దర్గా స్వామీజీ ఆరాధన ఉత్సవాలు

విశాలాంధ్ర - రామాపురం : మండలంలోని నీలకంఠపేట గ్రామం సమీపంలోని దర్బార్ అనంత సాయి నగర్‌లో వెలసిన శ్రీ దుర్గా స్వామీజీ నాలుగవ ఆరాధన ఉత్సవాలు శనివారం వేద పండితుల పూజా అభిషేకాల మధ్య ఘనంగా ముగిశాయి. ఈ ఉత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభం కాగా శనివారం సాయి నగర్లో బెంగళూరుకు చెందిన వేద పండితులు శ్రీ సద్గురు దర్గా స్వామీజీ దర్బార్ సాయి భక్తులు కలిసి పంచలోక విగ్రహమైన స్వామివారి మూలవిరాట్ ఉత్సవ మూర్తులకు రుద్రాభిషేకం గంగపూజ కలశ స్థాపన వంటివి నిర్వహించారు. అనంతరం స్వామివారికి విష్ణు సహస్ర నామార్చన సాయంత్రం ఊయల ఉత్సవం నిర్వహించారు. ఊయలలో స్వామీజీని ఊయల ఉత్సవం నిర్వహించారు. అనంతరం హోమాలు పూర్ణ వృత్తి హోమం నిర్వహించారు. హైదరాబాద్ వంటి నగరాల నుండి భక్తులు ప్రముఖులు డాక్టర్ భయ్యా రెడ్డి తదితరులు హాజరు కావడం విశేషం.

గుండెపోటుతో జూనియర్ అసిస్టెంట్ మృతి

విశాలాంధ్ర రైల్వేకోడూరు: నియోజక వర్గంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న వడ్డి మనోజ్ కుమార్ (46) శనివారం సాయంత్రం గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు. కోడూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేసి బదిలీపై ఓబులవారిపల్లికి వెళ్లి విధులు నిర్వహిస్తున్నారు. మనోజ్ మృతితో కుటుంబంలో విషాద ఛాయలు అలుము కున్నాయి. తోటి అధికారులు, స్నేహితులు బంధువులు శ్రేయోభిలాషులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ప్రజల సందర్శనార్థం ఆయన మృతదేహాన్ని ప్రార్థన మందిరం (చర్చి) లో ఉంచారు.

భూ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి: ఏఐటియూసి



విశాలాంధ్ర-మదనపల్లి రూరల్: కోళ్ళబైలు పంచాయతీ సర్వే నంబర్ 632,633లో ప్రభుత్వ భూములను ఆక్రమించి పునాదులు వేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూములను కాపాడాలని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి సురేష్ కుమార్, ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి దేవ డిమాండ్ చేశారు.కొంతమంది ఆక్రమణదారులు ప్రభుత్వ భూములను ఆక్రమించి పునాదులు వేసి,అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు.పట్టణంలో కొన్ని సంవత్సరాలుగా పట్టణ ప్రజల మల మూత్రాలను శుభ్రం చేస్తున్న పారిశుధ్య, ఇంజినీరింగ్ కార్మికులకు ఇంత వరకు ఇంటి స్థలాలు లేక అద్దె ఇండ్లలో ఉంటున్నారని తెలిపారుసతహశీల్దార్ తక్షణమే విచారణ జరిపించి ఆక్రమణలపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులను కలుపుకొని ఆందోళనలో చేపడతామని వారు అధికారులను హెచ్చరించారు

సచివాలయ ఉద్యోగిపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి

విశాలాంధ్ర-మదనపల్లి : సత్యసాయి జిల్లా నల్లమాడ మండలం యర్ర వంక పల్లి సచివాలయం లో ఇంజనీరింగ్ అసిస్టెంట్ గా పని చేస్తున్న మురళి పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని ల్రగామ వార్డ్ సచివాలయం ఎంప్లాయిస్ సమాఖ్యలి రాష్ట్ర అధ్యక్షులు గుడి నాగరాజ ఒక ప్రకటనలో కోరారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హౌసింగ్ బిల్లులు పడలేదని ఇంజనీరింగ్ అసిస్టెంట్ పై వెంకటేష్ నాయక్ అనే వ్యక్తి దాడి చేసి విపరీతంగా కొట్టడం దారుణం అని తెలిపారు. అధికార పార్టీ నాయకులం మని మీము చెప్పిందే చేయాలని బెదిరించి, ఆఫీస్ లోనే, తోటి ఉద్యోగుల సమక్షంలో నే కొట్టడం ఎంత వరకు సమంజసం అని తెలిపారు, ఇలాంటి వారి వలన ఎలా ఉద్యోగాలు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులు బయపడుతున్నారని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం పని చేసే వాళ్ళ పై ఇలాంటి దాడులు చేయడం ఏంటి అని తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేసి ఉద్యోగికి న్యాయం చేయాలని కోరారు. లేని యడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు అందరం కలసి ఆందోళనలు చేస్తామని తెలిపారు.

బాధితురాలికి ఆర్థికసాయం

విశాలాంధ్ర-చిన్నమండెం : అమ్మ నాన్న సేవా సంఘం, టి.చాకిబండ సభ్యులు మండలం లోని చాకిబండ గ్రామం యానాదికాలనీలో ఉండే నచ్చుకూరి భారతికి రూ.10 వేలు ఆర్థికసాయంతో పాటు సదరం సర్టిఫికెట్ను అందజేశారు. గత ఏడాది క్రితం కరెంట్ తగిలి భారతి కుడికాలును తీసివేశారు. విషయం తెలుసుకున్న సంఘ సభ్యులు శనివారం బాధితురాలికి రూ.10 వేలు ఆర్థికసాయంతో పాటు సదరం సర్టిఫికెట్ను దరఖాస్తు చేయించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ వ్యవస్థాపకులు అల్లాబకష్, అధ్యక్షులు రెడ్డిమోహన్, ముబారక్, కార్యనిర్వాహక సభ్యులు అమరనాథ్, రెడ్డిప్రసాద్, రంజిత్, జగన్, శ్రీను, అసద్, మంజూర్, అర్షద్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

వైకాపాను ఇంటికి సాగనంపాల్సిందే

విశాలాంధ్ర-రామసముద్రం: వైకాప ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాల్సిందేనని మదనపల్లె తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీరామ నేనిజయరామ నాయుడు తెలిపారు శనివారం ఆయన రామసముద్రం మండలంలో పర్యటించారు ఓం శక్తి భక్తులకు బస్సును ఏర్పాటు చేసి జెండా ఊపి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచకం రాజ్యమేలుతోందని మండిపడ్డారు ఒక్క అవకాశం అంటూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అటవీక రాజ్యంగా మార్చారని దుయ్యబట్టారు. సామాన్యుడు వాక్ స్వాతంత్రం హరించి వేశారని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని చెప్పారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా తెలుగుదేశం పార్టీదే అధికారం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు జంగాల వెంకటరమణ కృష్ణమరాజు యాదవ్ శివశంకర్ వెంకటరమణ వహీద్ పెంచుపాడుస్వామి రఘు మల్లికార్జున పాల్గొన్నారు

జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు



విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి పట్టణ పరిధిలోని ఐ.కె పాఠశాల నందు జిల్లా స్థాయి కబడ్డీ ఛాంపియన్షిప్ -2023 పోటీలు నిర్వహిస్తున్నట్టు ప్రధానోపాధ్యాయులు నర్సింహారెడ్డి తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలలో చదివే 6 నుండి 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులు ఈ కబడ్డీ పోటీలలో పాల్గొనవచ్చు అన్నారు. ప్రోగ్రామ్ ఆర్గనైజర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ జనవరి 30 తేదీన బాలురకు, జనవరి 31న బాలికలకు పోటీలు నిర్వహించి వీటిలో ప్రతిభ చూపిన బాలురు, బాలికలకు ఫిబ్రవరి 1వ తేదీన ఫైనల్ పోటీలు నిర్వహిస్తామన్నారు. పోటీలలో పాల్గొనే పాఠశాల టీములు రిజిస్టర్ చేసుకోవాలన్నారు ఎలాంటి ఎంట్రీ ఫీజు లేదని వివరాల కోసం 6281453550 నంబర్ ను సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామఉపాధ్యాయులు సురేంద్ర రాజు పాల్గొన్నారు.

తిరుమల పాదయాత్రకు ఘన స్వాగతం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రాజంపేట మండలం బోయినపల్లి నుండి భీమిశెట్టి వెంకటేశ్వరరావు అధ్వర్యంలో ప్రారంభమైన 17వ తిరుమల మహాపాదయాత్ర శనివారం నాడు కోడూరుకు చేరింది. ఈ సందర్భంగా బిజెపి రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు వాక్చర్ల సుబ్బారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఊటుకూరు చలపతి, రాష్ట్ర మాజీ కౌన్సిల్ మెంబర్ పందేటి శంకర్ రాజు, ఒబిసి మండల అధ్యక్షులు సాయిఆచారి తదితరులు తిరుమల మహా పాదయాత్రికులకు భక్తి శ్రద్ధలతో పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. తిరుమల మహ పాదయాత్రలో భక్తుల వెంట కొద్ది దూరం నడిచి భక్తిని చాటుకున్నారు.

డాక్యుమెంట్ పోయినది

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు మండలం, జగడం పల్లి గ్రామం డోర్ నెంబర్ 7/502, గల ఇంటి నందు నివాసం ఉంటున్న షేక్ షరీఫ్ గారి కుమారుడు షేక్ అబ్దుల్ అనీఫ్ అను నేను గత నెల డిసెంబర్ 23వ తేదీన రాజంపేట రైల్వే స్టేషన్ నుండి పాత బస్టాండ్ కు ఆటోలో వెళుతుండగా నా ఇంటి ఒరిజినల్ రిజిస్ట్రేషన్ లింక్ డాక్యుమెంట్ పోయినాయి. నా డాక్యుమెంట్ నెంబర్ 1897/2006, ఎవరికైనా దొరికిన గల ఈ కింది ఫోన్ నెంబర్ కి ఫోన్ చేయగలరని మనవి. సెల్: 720 71 74 255.